# ఘనంగా దేవాలయ వార్షికోత్సవ వేడుకలు



**దశ, ఓయూ:** మానికేశ్వర్ నగర్ లో శ్రీ శ్రీ ఈదమ్మ తల్లి దేవాలయం తృతీయ వార్షిక మహోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీరామ గండికోట వడ్డెర సొసైటీ అధ్యక్షులు, వడ్డెర గోపన్న ఉత్సవ కమిటీ మెంబర్, కాంగ్రెస్ నాయకులు గండికోట కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా సికింద్రాబాద్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్, డిసిసి అధ్యక్షులు దీపక్ జాన్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్వైజర్ జి. కుమార్, సలహాదారులు ముని , జి సత్తయ్య, టెంపుల్ అడ్వైజర్ జి రమేష్, జి గిరి ఉపాధ్యక్షులు జి సాయికిరణ్ కార్యదర్శి జి శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# చేబర్తిముదిరాజ్ సంఘం నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ అధ్యక్షులు పోయిల కనకయ్య..



**దశ,సిద్దిపేట జిల్లా:** చేబర్తిముదిరాజ్ సంఘం నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ అధ్యక్షులు పోయిల కనకయ్య, ప్రధాన కార్యదర్శి రమేష్,కార్యదర్శి కనకయ్య, సంయుక్తకార్యదర్శి స్వామి వార్డ్ మెంబర్ పోయిల లావణ్య, ఆంజనేయులు, ను తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు న్యాయవాది కొట్టాల యాదగిరి, మర్యాదపూర్వకంగా శాలువతో వీరిని సన్మానించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ముదిరాజులంతా ఐకమత్యంగా ఉండాలని ముదిరాజ్ వివిధ పార్టీలలో కొనసాగినప్పటికీ వాళ్ల ని గెలిపించుకోవడం కోసం అందరూ కృషి చేయాలని కోరారు, అప్పుడే ముదిరాజులు అన్ని రంగాలలో ముందుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట కృష్ణులు పోయిల మల్లేశం,తోట సాయిలు, దేశమైన కనకయ్య, గుర్రాల నరేష్,పోయిల జాంగిరి,తోట సత్యం,కొంతం కనకయ్య, గుర్రాల భాను,పోయిల సత్యనారాయణ,గుర్రాల కుమార్, తోట గణేష్, ముదిరాజ్ కులాస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు పెట్రోల్ బంకులు

❖ *ఇందిరా మహిళా శక్తి పథకం కింద అన్ని జిల్లా ప్రధాన కార్యాలయాల్లో*




**దశ, హైదరాబాద్:** మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రతిష్టాత్మక ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం కింద అన్ని జిల్లా ప్రధాన కార్యాలయాల్లో మహిళలతో పెట్రోల్ పంపులను ఏర్పాటు చేయడానికి చర్యలు ప్రారంభించింది.ఈ పెట్రోల్ బంకులను ఏరియా లెవల్ ఫెడరేషన్లు(ఏఎల్ఎఫ్), టౌన్ లెవల్ ఫెడరేషన్లు (టీఎల్ఎఫ్) ద్వారా ఏర్పాటు చేస్తారు. ప్రతి జిల్లా ప్రధాన కార్యాలయంలో సంబంధిత జిల్లా మహిళా సమాఖ్య కనీసం ఒక పెట్రోల్ పంపు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఇటీవల అధికారులను ఆదేశించారు. అధికారుల ప్రకారం.. ఈ చొరవ మహిళా సమాఖ్యలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

అదే సమయంలో జిల్లా స్థాయిలో పారదర్శకంగా, వృత్తిపరంగా ఇంధన రిటైల్ కార్యకలాపాలను చేయవచ్చు. పెట్రోల్ పంపుల ద్వారా ఇందిరా మహిళా శక్తిలో భాగంగా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటారని ప్రభుత్వం భావిస్తోంది. అన్ని జిల్లా ప్రధాన కార్యాలయాలలో దశలవారీగా అమలు ప్రారంభమవుతుందని అధికారులు చెబుతున్నారు.

తెలంగాణ మున్సిపల్ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన మిషన్ల ద్వారా పెట్రోల్ పంపులను స్థాపించడానికి సమగ్ర మార్గదర్శకాలను జారీ చేసింది. సంబంధిత జిల్లా సమాఖ్య లేదా TLFలు నిర్వహించే పెట్రోల్ పంపులను ఏర్పాటు చేయడానికి చర్యలు ప్రారంభించాలని అన్ని జిల్లా కలెక్టర్లను కూడా కోరింది. మార్గదర్శకాల ప్రకారం, సంబంధిత చమురు కంపెనీలతో సమన్వయంతో జిల్లా యంత్రాంగం ప్రధాన ప్రదేశాలలో తగిన భూమిని గుర్తిస్తుందని అధికారులు తెలిపారు. భూమి లీజుకు సంబంధించిన ప్రతిపాదనలను మెప్మాకి సమర్పించాలి. అయితే లీజు డాక్యుమెంటేషన్ నిబంధనల ప్రకారం 20 లేదా 30 సంవత్సరాలకు చమురు కంపెనీలతో సంప్రదించి ప్రాసెస్ చేస్తారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం..
## చీరల పంపిణీ చేసిన పోతగాని గోపాల్ గౌడ్

❖ *మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్*

**దశ, ఓయూ:** అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకొని నాచారం, హెచ్ ఎం టి నగర్ డివిజన్ పరిధిలోని జీహెచ్ ఎంసీ కార్మిక సోదరీమణులకు మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో చీరల పంపిణి కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళలు ప్రతి రంగంలోనూ రాణించాలని కోరారు. కార్యక్రమం అనంతరం పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ మహిళలకు ఎన్నో అవకాశాలు కల్పిస్తూ అభివృద్ధి పదంలోకి మహిళలు నడిపిస్తున్న దేశాప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ మహిళాదినోత్సవం పురస్కరించుకొని జీహెచ్ ఎంసీ కార్మిక సోదరీమణులను సత్కరించుకోవటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి, రాజిరెడ్డి,యోగేశ్వర్ రెడ్డి, గంధమల్ల గోపి,డివిజన్ ఉపాధ్యక్షులు వెంకట్ నాయక్,రమేష్, బాలకృష్ణ, సురేందర్, శ్రీనివాస్ యాదవ్, వేణుగోపాల్, వెంకటేశ్వర్లు, పోతగాని విజయలక్ష్మి,మహిళా మోర్చ ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ అనితరెడ్డి, మహిళా మోర్చ డివిజన్ అధ్యక్షురాలు మంజులవాణి,అరుణ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మర్రి కృష్ణారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సహకారంలో..
# తార్నాకలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**దశ ఓయూ:** తార్నాకలోని మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లో తారక సేవా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మర్రి కృష్ణారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సహకరించింది. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖ మహిళలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.
సన్మానితులలో శ్ బండ కార్తిక రెడ్డి, మోతే శ్రీలత శోభన్ రెడ్డి, రూపా మాగంటి, ముట్టినేని శర్మిళ, కొల్లి మాధవి, కె. యమున, అనంత లక్ష్మి, శ్రీమతి ఎన్. లక్ష్మీ సమ్రాజ్యం, రమా మండవ, డా. గీతనాగశ్రీ ఉన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతూ సమాజ అభివృద్ధికి కీలకంగా నిలుస్తున్నారని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. శ్రీ మన్నె నాగమల్లేశ్వరి, వారి మిత్ర బృందం సహకారంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.




# రచ్చ "రవి" లో మరో కోణం 'నీ రుణం తీరేది ఎట్ల?"

❖ *మహిళా దినోత్సవం సందర్భం గా కవి,రచయిత నటులు /తనికెళ్ళ భరణి చేతులమీదుగా పోస్టర్ ఆవిష్కరణ...*

❖ *మాతృదినోత్సవం(మే 10) సందర్బం గా మరో ఆవిష్కరణకు సన్నద్ధం...*




**దశ, హనుమకొండ:** హన్మకొండ పట్టణానికి చెందిన ప్రముఖ సినీ నటులు "రచ్చ" రవి మహిళా దినోత్సవం (8 మార్చి) సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం 'నీ రుణం తీరేది ఎట్ల?" అనే పోస్టర్ ను సినీ కవి రచయిత నటులు తనికెళ్ళ భరణి చేతులమీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భం గా "రచ్చ" రవి నేడొక ప్రకటన లో పోస్టర్ విడుదలకు కు సంబంధించిన విషయాలను తెలియజేస్తూ నగర ప్రజల ప్రోత్సాహం తల్లి దండ్రుల ఆశీర్వాదం తో ఇప్పటివరకు బుల్లి, వెండి తెర లపై అనేక వైవిధ్య పాత్రలను పోషించే అవకాశం దక్కిందని, ఇప్పటివరకు సుమారు 150 సినిమాలలో విభిన్న పాత్ర లలో నటించే అవకాశం దక్కిందని తాను నటించిన అన్ని పాత్రలు సంతృప్తి ను కలిగించాయని, మహిళ లేనిదే సమాజం లేదని అమ్మ గా అక్క గా చెల్లిగా భార్యగా విభిన్న పాత్రలు పోషించేది కేవలం మహిళలేనని మార్చి 8 మహిళా దినోత్సవం సందర్భం గా "నీ రుణం తీరేది ఎట్ల?" అనే పోస్టర్ ను ఆవిష్కరించుకోవడం జరిగిందని,ఇదే క్రమం లో మహిళా మణులను గౌరవించుకోవడం మన బాధ్యత అని ఇందుకోసం మే 10 మాతృ దినోత్సవం సందర్భం గా మరో ఆవిష్కరణకు సిద్ధం అవుతున్నట్లు ఈ సందర్భం గా "రచ్చ" రవి తెలిపారు.

# గంగదేవిపల్లి అభివృద్ధి కర్త ఇకలేరు

❖ *గుండెపోటుతో మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి కన్నుమూత*

❖ *మూడు పర్యాయాలు జాతీయ ఆదర్శ గ్రామం సర్పంచ్‌గా బాధ్యతలు*

❖ *రెండు పర్యాయాలు ఊకల్ సొసైటీ చైర్మన్‌గా సేవలు*

❖ *గ్రామాన్ని జాతీయస్థాయిలో ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత*



**దశ, పరకాల:** జాతీయ ఆదర్శ గ్రామంగా పేరుగాంచిన గంగదేవిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి గుండెపోటుతో కన్నుమూశారు. ఆదివారం ఉదయం స్వగృహంలో అస్వస్థతకు గురైన ఆయనను ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతి వార్తతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామాభివృద్ధికి జీవితాన్ని అంకితం చేసిన రాజమౌళి గంగదేవిపల్లిని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందేలా తీర్చిదిద్దారు. మద్యపాన నిషేధం, వంద శాతం అక్షరాస్యత, పరిశుభ్రత వంటి కార్యక్రమాలతో గ్రామాన్ని జాతీయ ఆదర్శ గ్రామంగా నిలిపిన ఘనత ఆయనదే. ఆయన నాయకత్వంలో గంగదేవిపల్లి పలు మార్లు ఉత్తమ గ్రామంగా గుర్తింపు పొందింది. రాజమౌళి మూడు పర్యాయాలు గ్రామ సర్పంచ్‌గా పనిచేసి ప్రజలకు సేవలందించారు. అలాగే రెండు పర్యాయాలు ఊకల్ సహకార సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించి రైతుల అభివృద్ధికి కృషి చేశారు. ఆయన నాయకత్వాన్ని చూసి అనేక మంది ఐఏఎస్ అధికారులు, విదేశీ ప్రతినిధులు కూడా ప్రశంసించారు. రాజకీయంగా కూడా చురుకుగా ఉన్న ఆయన శాయంపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, ఎంసిపిఐ పార్టీ వ్యవస్థాపకుడు ఓంకార్‌కు సన్నిహిత శిష్యుడిగా గుర్తింపు పొందారు.శాయంపేట నియోజకవర్గంలో ఎంసిపిఐ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలయ్యాడు. ఆయన మృతి పట్ల ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# బిల్డింగ్ పై నుంచి దూకి వ్యక్తి ఆత్మహత్య

**దశ ఓయూ:** మెన్స్ హాస్టల్ బిల్డింగ్పై నుంచి దూకి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చెంగిచర్ల ద్వారకా నగర్కు చెందిన బి. నాగేశ్వరరావు(59). గత నెల క్రితం నుంచి హబ్సిగూడలోని డీలక్స్ మెన్స్ హాస్టల్లో ఉంటున్నాడు. ఆరోగ్య పరమైన సమస్యలతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో మధ్యహ్నం వేళలో తాను ఉంటున్న హాస్టల్ భవనం మూడవ అంతస్తు పెంట్ హౌజ్పై నుంచి దూకాడు. తీవ్ర గాయాలతో రక్త స్రావంతో అక్కడికక్కడే అతను మృతి చెందాడు. విషయం తెలుసుకున్న



పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బెజ్జంకి పోలీస్ స్టేషన్ లో ఘనంగా నిర్వహించిన మహిళా దినోత్సవం

**దశ, సిద్దిపేట జిల్లా:** మహిళా దినోత్సవం సందర్భంగా బెజ్జంకి పోలీస్ స్టేషన్ ఎస్ ఐ బి. సౌజన్య, ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తమ కుటుంబంలోని మహిళలను పోలీస్ స్టేషన్‌కు ఆహ్వానించి వాళ్ల కి పూలమాలతో సన్మానం చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ విధులు ఇతర ఉద్యోగాల కంటే ఎంతో భిన్నమైనవని, ఎల్లవేళలా ప్రజల భద్రత కోసం రాత్రింబవళ్లు విధులు నిర్వర్తించాల్సి ఉండటంతో పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు, ముఖ్యంగా తల్లులు భార్యలు అందించే సహకారం, సహనం ప్రోత్సాహం ఎంతో ముఖ్యమని ఈ



సందర్భంగా ఎస్ ఐ సౌజన్య, పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది పండుగలు, కుటుంబ కార్యక్రమాలు, వ్యక్తిగత అవసరాలకన్నా ముందుగా ప్రజల భద్రతను ప్రాధాన్యంగా తీసుకొని విధులు నిర్వహిస్తారని, అలాంటి సందర్భాలలో కుటుంబ సభ్యులు చూపించే అండదండలు వాళ్ల కి మరింత ధైర్యం ప్రేరణను అందిస్తాయని తెలిపారు. ముఖ్యంగా పోలీస్ సిబ్బంది విధుల్లో నిబద్ధతతో పని చేయడానికి వాళ్ల కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని అన్నారు.అలాగే మహిళలు సమాజంలో పోషిస్తున్న పాత్రను కొనియాడుతూ, మహిళల భద్రత కాపాడటం పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యతలలో ఒకటని తెలిపారు. మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా పోలీస్‌లను సంప్రదించాలని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by B.KALPANA and Printed at Kalpana Publications , Flat No.101,Sri Heights Apartment,Shilpi Colony,Pasumamula Road,Pedda Amberpet,Rangareddy,Telangana-501505, and Published at Flat No.101,Sri Heights Apartment,Shilpi Colony,Pasumamula Road,Pedda Amberpet,Rangareddy,Telangana-501505. Editor: B.KALPANA. PRGI.No.TGTEL/25/A4195. Cell 9848288850, namasteshekar@gmail.com